# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా
రిపోర్టర్లు కావలెను
అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 298 | హైదరాబాద్ | మంగళవారం | 21- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ



హైదరాబాద్,జనవరి20(ప్రజాక్షేత్రం:

స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మిగతా 2లో...

## రాహుల్‌గాంధీకి ఊరట

- క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు





న్యూఢిల్లీ,జనవరి20(ప్రజాక్షేత్రం:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం మిగతా 2లో..

### మార్చి నుంచి నైని బ్లాక్‌లో
# బొగ్గు ఉత్పత్తి

- డిప్యూటీ సీఎం భట్టి
- గత జులై 24న జరిగిన చర్చలు ఫలించాయి
- విద్యుత్ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు ప్లాన్?
- అక్కడే 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టు
- అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఒడిశాకు ర్వికెస్టు
- ఒడిశా సీఎం మాంజిని కోరిన డిప్యూటీ సీఎం భట్టి



కోణార్క్,(ప్రజాభూమి:

నైని గనులతో ఈ మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఒడిశా రాష్ట్రంలోని కోణార్క్‌లో జరుగుతున్న మూడో జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా సీఎం మోహన్ చరణ్ మాంజీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం జులై 24న జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేమని, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు.నైని మిగతా 2లో...

### అమెరికా అధ్యక్షుడిగా
## ట్రంప్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
- తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
- హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ

2 లో



### ఇందిరమ్మ ఇళ్ల కోసం
## మరో అవకాశం

- నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే మిగతా 2లో...

### గవర్నర్ ప్రతిభా
## పురస్కారాలు-2024' ప్రకటన

2 లో




### రికార్డు సృష్టించిన
## డేర్‌డెవిల్స్ టీమ్

- ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం

2 లో



### ఏడాదిలో ఏం చేశావ్
## రేవంత్ రెడ్డి?

- మరోమారు అసహనం వ్యక్తం చేసిన కెటిఆర్



హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

ఈ ఏడాది కాలంలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్ రేవంత్ రెడ్డి..? అంటూ మరోమారు కెటిర్ తన అసహన భాషలో మాట్లాడారు. ఏడాదిలో ఏంచేశారని అడగడానికి ఆయన తన వల్గర్ లాంగ్వేజీలో ప్రశ్నించారు. ఒక కొత్త ఇటుక పెట్టినవా, ఒక కొత్త పైప్ లైన్ వేసినావా, ఒక కాలువ తవ్వినవా, ఒక కార్మికుడికి మిగతా 2లో...

## సాగునీటి మంత్రి ఉత్తమ్ ఇలాఖాలో నీటి ఎద్దడి

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు




హైదరాబాద్,ప్రజాక్షేత్రం:

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది.. రైతన్నకు క'న్నీటి' గోసను తెచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. పంట పొలాలకు నీళ్ల కోసం రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిని దుస్థితిని కల్పించిందని విమర్శించారు. సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సొంత జిల్లా సూర్యాపేటలోనే రైతుల పరిస్థితి ఇలా ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా పరిస్థితి ఏంటని నిలదీశారు. యాసంగి సాగునీటి విడుదల షెడ్యూల్ పేరిట కోట్ల ప్రజాధనం వెచ్చించి ప్రకటనలు ఇచ్చారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ఎస్సారెస్పీ స్టేజ్ -2 లో భాగంగా తుంగతుర్తి, సూర్యాపేట, మిగతా 2లో...

# ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసు

- దోషి సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు
- బాధితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం
- ల్‌కతాలోని సిల్దా కోర్టు సంచలన తీర్పు



**కోల్‌కతా,జనవరి20(ప్రజాక్షేత్రం:**

కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని సిల్దా కోర్టు జీవిత ఖైదు శిక్ష వేస్తూ తీర్పు నిచ్చింది. ఈ కేసులో ఇప్పటికే విచారణను పూర్తి చేసిన కోల్‌కతాలోని సీల్దా కోర్టు.. గత శనివారం సంజయ్ రాయ్ దోషి అని తేల్చింది. ఈ కేసులో సోమవారం తీర్పును వెలువరిస్తామని చెప్పిన కోర్టు.. తాజాగా అతడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. ఇక సంజయ్ రాయ్ కి ఏం శిక్ష విధిస్తారని దేశం మొత్తం తీవ్ర ఉత్కంఠగా ఎదురుచూస్తుండగా.. అతడికి జీవిత ఖైదు విధించారు. మరోవైపు ఇంత దారుణంగా హత్యాచారం చేసిన సంజయ్ రాయ్‌కి ఉరిశిక్ష విధించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. కేసులో తీర్పు ఇవ్వడానికి ముందుగా సీల్దా కోర్టు జడ్జి జస్టిస్ అనిర్బన్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు అరుదైనది అని తాను భావించడం లేదని.. అందుకే చనిపోయే వరకు జైలు శిక్ష అనుభవించాలని తీర్పును ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన బాధితురాలి తల్లిదండ్రులకు రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. 2023 ఆగస్ట్ 9వ తేదీ రాత్రి కోల్‌కతాలోని ఆర్జీకర్ హాస్పిటల్ సెమినార్ రూమ్‌లో నిద్రిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, ఆపై హత్య జరగడం దేశంలో తీవ్ర సంచలనాన్ని రేపింది. మొదట కోల్‌కతా పోలీసులు ఈ కేసు విచారణ ప్రారంభించగా.. పశ్చిమ బెంగాల్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో సీబీఐ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే స్పెషల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ.. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే అందులో చేర్చింది. అయితే ఈ ఘటనలో సామూహిక అత్యాచారం విషయాన్ని ఛార్జిషీట్‌లో పేర్కొనలేదు. ఆర్జీకర్ మెడికల్ ఆస్పత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్ రాయ్ ని గతేడాది ఆగస్ట్ 10వ తేదీన కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అరెస్ట్ అయిన ఆర్జీకర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్, తాలా పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇంఛార్జ్ అభిజిత్ మండల్‌లకు ఇప్పటికే బెయిల్ లభించింది. ఈ ఘటనలో సాక్ష్యాలు తారుమారు చేశారనే ఆరోపణలపై వారు అరెస్టు కాగా.. అరెస్ట్ తర్వాత 90 రోజుల్లో పోలీసులు, సీబీఐ ఛార్జ్‌షీట్ ÷ల్ చేయకపోవడంతో వారికి బెయిల్ వచ్చింది. జంజ్రయ్‌ాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది. అతడు మరణించే వరకు జైల్లోనే ఉంచాలని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. అలాగే సంజయ్‌రాయ్‌కు రూ.50 వేల జరిమానా సైతం కోర్టు విధించింది. ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేసింది. అందు లోభాగంగా మొత్తం120 మంది సాక్షులను సీబీఐ విచారించింది. దీంతో భారత న్యాయసంహిత చట్టంలోని సెక్షన్లు 64, 66,103/1 కింద సంజయ్‌కు జీవిత ఖైదు విధించింది. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలంటూ దేశవ్యాప్తంగా వైద్యులంతా ఆందోళనకు దిగారు. ఇక పశ్చిమ బెంగాల్ వైద్యులు అయితే.. తమ ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. ఆ క్రమంలో వైద్య సేవలు సైతం నిలిచిపోయాయి. దీంతో వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. కానీ వైద్యులు.. తమ డిమాండ్లను మమతా బెనర్జీ ముందు ఉంచారు. కానీ వాటిలో కొన్నింటింని మాత్రమే ఆమె ఒప్పుకున్నారు. అనంతరం ప్రభుత్వం దిగి వచ్చి.. వైద్యులతో చర్చలు జరిపింది. అందుకు న్యాయం చేస్తామని.. అందుకు కొంత గడువు కోరింది. దీంతో వైద్యులు సానుకూలంగా స్పందించారు. కానీ ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చక పోవడంతో.. వైద్యులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. మరోవైపు అత్యవసర సేవలకు ఎటువంటి అటంకం కలిగించమని వైద్యులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఇక ఈ హత్యాచార ఘటనపై ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరిం టెండెంట్ సందీప్ ఘోష్ వెంటనే స్పందించారు. ఈ హత్యాచార ఘటనను ఆయన ఖండించారు. మృతురాలు తన కుమార్తెతో సమా నమన్నారు. ఈ తరహా ఘటనలు భవిష్యత్తులో జరగకూడదని ఆకాం క్షించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఆ కొద్ది రోజులకే ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ పదవికి రాజీ నామా చేశారు. అయితే ఆ వెంటనే ఆయన్ని మరో మెడికల్ కాలేజీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమించింది. క ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న సమయంలో సందీప్ ఘోష్ పై పలు అవినీతి ఆరోపణలు వెల్లు వెత్తాయి. ఈ నేపథ్యంలో కోర్టు జోక్యం చేసుకొని.. ఆయనను విధుల నుంచి తప్పించాలంటూ ప్రభు త్వాన్ని ఆదేశించిన విషయం విదితమే. ఇక ఇదే తనను బలి పశువును చేశారంటూ నిందితుడు సంజయ్ రాయ్.. కోర్టుకు విన్న వించు కొన్నాడు. అంతేకాదు.. విధులకు హాజరైన ట్రెయినీ వైద్యురాలు.. రాత్రి 11.00 గంటల సమయంలో సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసు కొనేందుకు వెళ్లింది. ఆ ఉదయానికి ఆమె హత్యాచారానికి గురై విగత జీవిగా మారింది.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

**వాషింగ్టన్,ప్రజాక్షేత్రం:**

అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' ప్రకటన

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిలో ..దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ ఉన్నాయి.

## రికార్డు సృష్టించిన డేర్‌డెవిల్స్ టీమ్

**న్యూఢిల్లీ,జనవరి20(ప్రజాక్షేత్రం:**

ఈ నెల 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవాలకు దేశ రాజధాని నగరంలోని కర్తవ్యపథ్ ముస్తాబవుతోంది. ఈ వేడుకలకు విదేశీ ప్రముఖులతోపాటు పారాలింపిక్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు, ఉత్తమ పని తీరు కనబరచిన గ్రామాల సర్పంచ్‌లు, చేనేత కళాకారులు, అటవీ, వన్య ప్రాణి సంరక్షకులు ఇలా దాదాపు 10,000 మంది ప్రత్యేక అతిథులను కేంద్రం ఆహ్వానించింది. ఇక గణతంత్ర వేడుకల్లో భాగంగా భారత ఆర్మీ ఇప్పటికే పలు విన్యాసాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత ఆర్మీకి చెందిన డేర్‌డెవిల్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. కదులుతున్న బైక్స్‌పై అత్యంత ఎత్తైన మానవ పిరమిడ్ (20.4 అడుగులు)ను నిర్మించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తద్వారా అసాధారణమైన ఫీట్‌ను సాధించింది. ఏడు మోటార్ సైకిళ్లపై 40 మంది 2 కిలోమీటర్ల మేర ప్రయాణించడం ద్వారా ఈ ఘనతను అందుకుంది. ఆర్మీలోని మోటార్ సైకిల్ రైడర్ డిస్ప్లే టీమ్‌ను 'డేర్ డెవిల్స్' అని పిలుస్తారు. ఈ టీమ్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. అంతేకాదు.. తమ ప్రదర్శనలతో అంతర్జాతీయ ప్రశంసలు కూడా అందుకుంది. ఈ టీమ్ ఇప్పటికే ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 33 ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. 1935 నుంచి ఇప్పటి వరకూ డేర్‌డెవిల్స్ టీమ్.. గణతంత్ర దినోత్సవ పరేడ్‌లు, ఆర్మీ డే పరేడ్‌లు సహా ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లో దాదాపు 1,600 మోటార్ సైకిల్స్ ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.

## మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు

- పోలీసులు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం
- ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు పలువురి అరెస్టు

**నాగర్‌కర్నూల్,జనవరి20(ప్రజాక్షేత్రం:**

నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోలీసులను ఊరిలోకి రానీయకుండా అడ్డుకుంటున్నారు. ముళ్ల కంపలు వేసి మహిళలు, గ్రామస్తులు నిరసన తెలిపారు. పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఓ మహిళ స్పృహతప్పి పడిపోయింది. మైలారం గ్రామస్తులకు, రైతులకు మద్దతు తెలిపినందుకు ప్రొఫెసర్ హరగోపాల్ పలు సంఘాల నాయకు లతో కలిసి వెళ్లగా పోలీసులు వారిని అక్రమంగా అరెస్ట్ చేశారు. కాగా, మాట తప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీపై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నా ళ్లు ప్రభుత్వానికి, ప్రజలకు, ప్రతిపక్షాలకు వారధిలా ఉన్న హరగోపాల్ వంటి వ్యక్తులను అరెస్ట్ చేయడాన్ని యావత్ ప్రజానీకం ఖండించింది.

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

మెదటిపేజీ తరువాయి

మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## రాహుల్‌గాంధీకి ఊటర

మెదటిపేజీ తరువాయి

కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝాకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

మెదటిపేజీ తరువాయి

గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్డున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

## మార్చి నుంచి నైని బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి

క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయనున్నారు. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది,

లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది, దీంతో ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒడిశా సీఎంకు అందించిన లేఖలో ఉప ముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## ఏడాదిలో ఏం చేశావ్ రేవంత్ రెడ్డి?

మెదటిపేజీ తరువాయి

లాభం తెచ్చవా, ఒక ఆడబిడ్డకు రూ.2500 ఇచ్చావా, తులం బంగారం ఇచ్చవా..? ఏం పీకినవ్ సంవత్సరంలో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా హామీలు ఇచ్చింది.. హామీల అమలు కోసం నిలదీస్తే మీకు జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. కేసీఆర్ అప్పులపాలు చేసిపోయారు అని చెబుతుండ్రు. ఈ తప్పుడు ప్రచారాన్ని, పనికిమాలిన వెధవ ప్రచారాన్ని తప్పికొట్టాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లు మాట్లాడే మాటలు పచ్చి బక్వాస్ మాటలు, బోగస్ మాటలు. ఎలా అంటే.. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనకు అప్పజెప్పారు. మన రాష్ట్రం మీద ఉన్న అప్పు ఆనాడురూ. 72 వేల కోట్లు. తలసరి ఆదాయం రూ. లక్షా 14 వేలు. రూ. 369 కోట్లు రెవెన్యూ మిగులు ఉండే. మనం దిగిపోయినాడు.. తలసరి ఆదాయం రూ. 3 లక్షల 56 వేలకు తీసుకుపోయిండు కేసీఆర్. రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లతో కాంగ్రెస్‌కు అప్పజెప్పాం. కేసీఆర్ సంపదను పెంచిండు. పాతబాకీలు కట్టుకుంటూ.. అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ.. చేసిన అప్పు మొత్తం 4 లక్షల 17 వేల కోట్లు. ఇది అప్పు కాదు పెట్టుబడి. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టిండు.. కాళేశ్వరం, పాలమూర రంగారెడ్డి, సీతారామ, దామరచర్ల విద్యుత్ కేంద్రం, మెడికల్ కాలేజీలు, రైతు వేదికలు నిర్మించి సంపదను సృష్టించిండు. కేసీఆర్ మన భవిష్యత్ కోసం పెట్టుబడి పెట్టిండు అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్నీ అమలు చేస్తామని భట్టి విక్రమార్కతో పాటు అందరూ మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. రిటైర్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తలేరు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీకి దిక్కు లేదు. ఎప్పుడైనా మనం ఆస్తులు, అప్పులు చూడాలి. ఒక్క ఏడాదిలో రేవంత్ రెడ్డి ఒక లక్షా 40 వేల కోట్ల అప్పు చేసిండు. కేసీఆరేమో ఏడాదికి రూ. 40 వేల కోట్లు అప్పు చేసి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టిండు. కానీ రేవంత్ రెడ్డి చేసిన లక్షా 40 వేల కోట్ల అప్పుతో.. కొత్త ఇటుక పెట్టావా.. కాల్వ తవ్వినావా.. రైతుబంధు పెంచావా.. 2500 ఇచ్చావా.. తులం బంగారం ఇచ్చావా.. స్కూటీ ఇచ్చావా.. మరి ఏం పీకినవ్ వన్ ఇయర్‌లో.. మరి లక్షా 40 వేల కోట్లు ఎక్కడ పోయాయి రేవంత్ రెడ్డి..? కేసీఆర్ సాగునీరు తెచ్చిండు, మంచినీరు మంచిగా చేసిండు. రోడ్లు బాగు చేసిండు. సంక్షేమం చేసిండు. కార్మికులను కర్షకులను మంచిగా చూసుకుండు. ఒక్కటి మాత్రం రేవంత్ చేసిండు.. ఢిల్లీకి మూటలు మాత్రం జోరుగా మోసిండు.. వేల వేల కోట్లు పంపి కుర్చీని కాపాడుకుంటున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు.

## సాగునీటి మంత్రి ఉత్తమ్ ఇలాఖాలో నీటి ఎద్దడి

మెదటిపేజీ తరువాయి

కోదాడ తదితర నియోజకవర్గాల్లోని 3,36,630 ఎకరాలకు సాగునీటిని విడుదల చేస్తామని ప్రకటనల్లో పేర్కొన్నారని తెలిపారు. ప్రచారం చేసుకున్నారు గానీ, రైతన్నల పంట పొలాలకు నీళ్లు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. మీ ప్రభుత్వ మాటలు నమ్మి నాట్లు వేసిన రైతుల పరిస్థితి ఏం కావాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. నాట్ల దశలోనే సాగునీటికి గోస పడితే, మన్ముందు సాగు నీరు నీటి సరఫరా ఎలా చేస్తారని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహా మంత్రుల మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటవు అని మరోసారి రుజువైందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. అద్భుతాలు చేస్తున్నట్లు భ్రమలు కల్పించడం మానేసి, ఇప్పటికైనా ఆచరణకు దిగాలని హితవుపలికారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు, ప్రతిపక్షాల మీద ఆరోపణలు చేయడం మానేసి, పంట పొలాలకు నీళ్లు అందించాలని సూచించారు. ఆందోళనలో ఉన్న రైతన్నకు దన్నుగా నిలవాలన్నారు. మరోవైపు కాళేశ్వరం జలాలతో నిండుకుండలా రంగనాయక సాగర్ ప్రాజెక్టు డ్రోన్ వీడియోను హరీశ్‌రావు ట్విట్టర్‌లో పెట్టారు. వందలాది కిలోమీటర్లు ప్రయాణించి, రంగనాయక సాగర్‌కు గోదావరి గంగ చేరిందని అన్నారు. ఇది కాళేశ్వరం సృష్టించిన అపురూప దృశ్యం .. అద్భుత జల సౌందర్యమని పేర్కొన్నారు. కాళేశ్వరాన్ని బదనాం చేస్తున్న కబోదుల్లారా.. కన్నులు తెరిచి ఈ సుందర దృశ్యం చూడాలని మండిపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణధార అనే సత్యాన్ని చెరిపేయలేమని గుర్తించాలని సూచించారు.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

- విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు



ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# కాలేజీకి తాళం

- రెండు నెలలుగా నడవని తరగతులు
- ఆగ్రహించి తాళం వేసిన విద్యార్థులు
- శ్రీ సాయి డిగ్రీలో కళాశాల నిర్వాకం
- ఫ్యూచర్‌తో చెలగాటమొద్దంటూ మొర

**తాండూరు, జనవరి 20(ప్రజాక్షేత్రం)**

ఫీజులు దండుకుంటూ చదువులు చెప్పడం లేదని విద్యార్థులు కాలేజీకే తాళం వేశారు. ఈ సంఘటన సోమవారం తాండూరు పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. తాండూరు పట్టణం శాంత్ మహల్ చౌరస్తా సమీపంలో శ్రీ సాయి డిగ్రీ కాలేజీ కొనసాగుతోంది. ఈ కాలేజీకి మల్లేశం కరస్పాండెంట్‌గా కొనసాగుతున్నారు. డిగ్రీ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్, థర్డ్ ఇయర్‌లో సుమారు 300ల వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. గత యేడాది నవంబర్‌లో పరీక్షలు జరిగాయి.అప్పటి నుంచి అరకొర క్లాసులు నిర్వహిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. గత రెండు నెలలుగా ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. యజమాన్యం నిర్వాకం పట్ల విసుగు చెంది సోమవారం కాలేజీకి తాళం వేశారు. తరగతులు నిర్వహించకపోవడంతో అద్యాపకులను, నిర్వహకులను, కరస్పాండెంట్‌ను కోరినా పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అద్యాపకులకు వేతనాలు అందించకపోవడంతో ఎలాంటి తరగతులు నిర్వహించడం లేదని తెలిపారు.తాండూరులోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిని స్పందన రాలేదన్నారు. చదువులు చెప్పకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం అడోద్దని వేడుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఆందోళనకు బీసీ జేఏసీ టౌన్ ప్రెసిడెంట్ సాయి, తదితరులు మద్దతు తెలిపారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంలో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ మరియు

# కెసిఆర్ కిట్ బంద్: మెతుకు ఆనంద్

**ప్రజాక్షేత్రం:వికారాబాద్**

నేడే వికారాబాద్ పట్టణంలోని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించిన వికారాబాద్ జిల్లా బి ర్ స్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.ఈ సందర్భంగా ఆయన పలు విషయాలు వెల్లడించారు అవి కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సెంట్రల్ డ్రగ్ స్టోర్ ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయించడం జరిగింది, కానీ ఈరోజు వికారాబాద్ ప్రభుత్వాసుపత్రి లోని డయాలసిస్ సెంటర్ ని, డయాగ్నస్టిక్స్ సెంటర్ ని, బ్లడ్ బ్యాంకు ని సందర్శించి ఓ పి పేషెంట్లను కూడా అడిగితే గత నాలుగు నెలలుగా బ్లడ్ బ్యాంకు లోని ఫ్రిడ్జ్ పనిచేయడం లేదని తెలిసింది.బ్లడ్ క్యాంపులు పెట్టి బ్లడ్ సేకరించటానికి పరికరాలు సరిగ్గా పనిచేయడం లేవని తెలిసింది.కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో రోగులందరికీ దాదాపుగా 100 రకాల పరీక్షలు ఉచితంగా చేయడానికి డయాగ్నస్టిక్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది.రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన 8 ప్రైమరీహెల్త్ సెంటర్ లు మరియు వికారాబాద్ జిల్లాకు సంబంధించిన 32 మొత్తం 40 ప్రైమరీ హెల్త్ సెంటర్లని అనుసంధానం చేయడం జరిగింది. ఈ 40 ప్రైమరీ హెల్త్ సెంటర్లకు సంబంధించి రోగులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో వాహనాలను పెట్టి మరీ, నమూనాలు సేకరించి, సేకరించిన నమూనాలకు సంబంధించిన పరీక్ష రిపోర్టులను తిరిగి అదే ప్రైమరీ హెల్త్ సెంటర్ కి చేరేలా చూడడం జరిగింది.కానీ ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితులు చూస్తే, మిషన్లు పనిచేయడం లేదు, వాటిని పట్టించుకునే నాథుడు లేడు, అధికారుల పర్యవేక్షణ లోపించింది.బ్లడ్ శాంపిల్స్ తీసుకొని 12 రోజులు గడుస్తున్నా కూడా ఇప్పటికీ రిపోర్ట్ లు అందడం లేదని పేషెంట్లు వాపోతున్న పరిస్థితి పలు పత్రిక కథనాలు సైతం వెల్లడిస్తున్నాయి.దీంతో పేషెంట్లు ప్రైవేటు ఆసుపత్రిలకి వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు.కెసిఆర్ గారి ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా గర్భవతుల%ు% బాలింతల సంరక్షణ కోసం ప్రభుత్వ వాహనాలు పెట్టి ఇంటి నుండి ఆసుపత్రి కి తీసుకు వచ్చి, అవసరం అయినా అన్ని పరీక్షలు ఉచితంగా చేసి, తిరిగి వారిని ఇంటి దగ్గర దింపేది. కానీ లిఇప్పుడు వారు సొంత డబ్బులతో ప్రైవేట్ వాహనాల్లో రావలసిన భారం ఏర్పడింది.కెసిఆర్ గారు సీఎంగా ఉన్నప్పుడు గర్భవతులకి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, అలాగే తల్లి బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్ అందించి వారి ఆరోగ్యం మీద దృష్టి సారించారు. కానీ ఎంతో అవసరం అయినా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ మరియు కెసిఆర్ కిట్ అందించటం లేదు.డాక్టర్లు మందులు బయటికి రాసిస్తున్నారని పేషెంట్లు వాపోతున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇక్కడ ఉండగా మందులు బయటకు రాయాల్సిన పరిస్థితి ఎందుకొస్తుంది? మందులు రావడం లేదా ఒకవేళ వస్తే పేషెంట్లకు అందడం లేదా?స్కానింగ్ బయటకు రాస్తున్నారని పేషెంట్లు చెప్తున్నారు, ఇక్కడ వస్తున్న పేషెంట్లు చాలామంది పేదవారు ఉంటారు కాబట్టి ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం.ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పత్రికలు సైతం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లోని లోపాలను ఎత్తిచూపుతుంటే, పరిస్థితి ఎంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.ఇప్పటికైనా సీఎం గారు వీటి మీద దృష్టి పెట్టి రోగులకు ఎక్కడ కూడా ఇబ్బంది కలుగకుండా చూడాలని ప్రధాన ప్రతిపక్షంగా, ప్రజల పక్షాన తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి ర్ స్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రామస్వామి, సీనియర్ నాయకులు గంగారం వెంకట్, బూరుగుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ధారూర్ మండల బి ర్ స్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు గయాజ్, వికారాబాద్ పట్టణ మైనారిటీ జనరల్ సెక్రటరీ యం. డి.అఫ్జల్ పాషా (షకీల్), యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, జైపాల్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మల్లేష్, నాయకులు గాండ్ల మల్లికార్జున్, మంచన్ పల్లి సురేష్, సుభాన్ రెడ్డి, గోపి, సంగమేష్, దత్తు, మల్లేష్, రమణ, సురేష్ గౌడ్, పడిగల్ల అశోక్, సుభాష్, ప్రభాకర్ రెడ్డి, అల్లపురం శ్రీనివాస్, మహిపాల్ నాయక్, నర్సింహా, రాజు, మర్పల్లి జైపాల్, వెంకటాపూర్ తండా శ్రీను, సత్యనారాయణ, కిషోర్, సోను రాథోడ్, సిద్దులూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## మరకత శివాలయంలో మాజీ ఎంపీటీసీ బసగళ్ల రాములు గౌడ్ ప్రత్యేక పూజలు



**శంకర్ పల్లి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ బసగళ్ల రాములు గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రమోద్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాలభైరవుడి దగ్గర దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు రాములు గౌడ్, అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు రాములు గౌడ్ ను శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మండల పార్టీ అధ్యక్షుడు లీలావతి బయానంద్, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ నాయకులు ప్రవీణ్ కుమార్, ఆలయ గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత..

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

- తాండూరులో కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**తాండూరు, జనవరి 20(ప్రజాక్షేత్రం)**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇస్తోందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా తాండూరు పట్టణానికి చెందిన 110 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 1కోటీ 10లక్షల 12 వేల 760ల విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికి సంక్షేమాన్ని అమలు చేయడంలో వెనుకడుగు వేయడం లేదని అన్నారు. అర్హులైన పేదలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు అబ్దుల్ రవూఫ్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, అబ్దుల్ రజాక్, వెంకన్న గౌడ్, బోయ రవి, బోంబీనా, నాయకులు బాతుల వెంకటయ్య, అధికారులు, వివిధ వార్డుల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దేముల్లో ప్రజా పాలన గ్రామసభ

- గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- గ్రామ ప్రజలందరూ గ్రామసభలో పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శి రమేష్ వెల్లడి.



**పెద్దేముల్ జనవరి20(ప్రజాక్షేత్రం):**

నేడు పెద్దేముల్లో ప్రజా పాలన గ్రామసభను ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయం ముందరా నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలందరూ భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా కొత్త రేషన్ కార్డులకు అర్హత పొందిన లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో చదివి వినిపిస్తామని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉండి రేషన్ కార్డుకు సంబంధించి లిస్టులో పేరు రానీయడల, కొత్తగా అప్లై చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. ఈ మేరకు అర్హులైన ప్రతి పేదవారి నుంచి ప్రభుత్వ పథకాలు.. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిర మ్మ ఆత్మీయ భరోసా పథకం, రైతు భరోసా తదితర పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని నాగులపల్లి, ఘాజీపూర్, గోపాల్పూర్ గ్రామాలలో కూడా ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించనున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డు

- గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, జనవరి 20(ప్రజాక్షేత్రం):**

అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు రేషన్ కార్డు జారీ కి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజే స్తామని కలెక్టర్ అన్నారు.గ్రామ సభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు ప్రజలు తమ దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు.ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రజా పాలన ఆన్ లైన్ లో రాని వారు కూడా గ్రామ సభల్లో, ప్రజా పాలన సేవ కేంద్రాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టు నియంతృత్వానికి నిదర్శనం



**వనపర్తి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ హరగోపాల్ ను అరెస్టు చేయడమంటే నియంతృత్వానికి నిదర్శనమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలం మైలారం గ్రామంలో గ్రామస్తుల నిర్ణయాలకు వ్యతిరేకంగా అక్రమంగా మైనింగ్ తవ్వకాలు చేస్తుండడంతో వాటిని సందర్శించేందుకు హరగోపాల్ వస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వెనక్కి పంపడం శోచనీయమన్నారు. కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇచ్చినమేధావులు ఇప్పటికైనా భ్రమలు వీడి ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టును ఖండించాలని సూచించారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
మంగళవారం 21 జనవరి 2025

# ప్రధాని నరేంద్రమోదీ సంక్షేమ పాలనే రాజ్యాంగానికి ప్రతీక

## - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**వనపర్తి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

భారత ప్రధాని నరేంద్ర మోడీసంక్షేమ పాలననే రాజ్యాంగానికి ప్రతీక అని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు రాజ్యాంగం పవిత్రమైనది, సర్వోన్నతమైనదని శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థలు జన్మస్థలం-మావు మహారాష్ట్ర, శిక్షా భూమి లండన్,దీక్షా భూమి నాగపూర్, చైతన్య భూమి ముంబై మహాపరినిర్వాన్ ఢిల్లీ లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రాజ్యాంగం వర్తమానానికి భవిష్యత్తుకు మార్గదర్శని నేటి ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే నన్న మోదీ మాటలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ జనవరి 20,21 తేదీలలో జిల్లాల వారీగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహణ 22,23 తేదీలలో ఎస్సీ ఎస్టీ బస్తీలలో సమావేశాల నిర్వహణ 24,25 తేదీలలో కళాశాలలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ల సంపర్క్ రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్ధతను యువతకు వివరించనుందని తెలిపారు. 26న ప్రతి పోలింగ్ బూత్ లో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం భారత రాజ్యాంగంలోని ప్రవేశిక ఆదేశిక సూత్రాలను చదివి వినిపిస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామన్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి



ప్రభాకర్ యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి సుమిత్రమ్మ కార్యదర్శి కే. శివారెడ్డి ముప్పూరి చెన్నయ్య జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మోర్చాల నాయకులు కృష్ణ గౌడ్ నరసింహనాయుడు పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ కావలి క్రాంతి నాయుడు బాలు నాయక్ పట్టణ యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలుగురాళ్ళ గుట్టపై కవాతు నిర్వహిస్తాం

## - పెద్దగుట్టను చెరబట్టిన ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదాం
## - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

గత ప్రభుత్వంలో మైనింగ్ పనులను దక్కించుకొని ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ శివారులోని పలుగురాళ్ల మైనింగ్ గుట్టను ప్రజలతో కలిసి సందర్శించారు. గుట్టపై రాళ్ళను తవ్వుతున్న యంత్రాలు పనులు చేస్తున్న ఎస్వీఆర్ సిబ్బందిని అనుమతులపై ఆరా తీశారు. అనుమతులు చూపించడంలో నిర్లక్ష్యం చేయడంతో మైనింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడగా అనుమతులపై సమాధానం దాటవేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విలేకరులతో రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పలుగురాళ్ల గుట్ట పశు





వులకు, గొర్రెలకు, మేకలకు ఆధారంగా ఉంటుందని పనులు ప్రారంభమైనప్పుడే ప్రజలు నిరసన వ్యక్తం చేసినా కూడా పనులు తీసుకున్న ఎస్.వి.ఆర్ కాంట్రాక్టర్ గ్రామస్థుల ఆందోళన పట్టించుకోకుండా ఎదేచ్ఛగా భారీ యంత్రాల సహాయంతో బ్లాస్టింగ్ చేసి గుట్టను తవ్వి సొమ్ము చేసుకుంటున్నాడన్నారు.బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లు దెబ్బతినడమే కాకుండా సమీప పొలాలలో రాళ్లు, మట్టి పడి పంటలకు ఇబ్బంది కలగడంతో పాటు రైతులు సైతం బిక్కు బిక్కు మంటు పొలాల దగ్గరకు వెళ్తున్నారన్నారు. ప్రజలకు, రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న అడిగే నాధుడు కరువయ్యాడని, సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్లుగానే ఆంధ్ర కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం చూస్తే వాటా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు.గత పాలకుల తప్పిదాలను ప్రజా ప్రభుత్వం చేయడం సహించరానిదన్నారు.వనపర్తి ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కాంట్రాక్టు రద్దు చేయించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్వీఆర్ కాంట్రాక్టును రద్దు చేసుకోవాలని, మొండికేసి పనులు చేస్తే బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పలుగురాళ్ల గుట్టపై కవాతు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని, జిల్లా మైనింగ్ అధికారి గోవిందరాజులను కలిసి తాటిపాముల గ్రామంలో ఆర్ బి ఆర్ క్రషర్ యాజమాన్యం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని, అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాటిపాముల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్, దేవర శివ, మ్యాదరి రాజు, వసంత చారి, నాగరాజు యాదవ్, గ్రామస్తులు సంద కేశవులు, ఎనుముల మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బీరం సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలి

#### - పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్




**వనపర్తి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే. పవన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుబ్బారెడ్డి గతంలో కొండనాగుల హాస్టల్లో విధులు నిర్వహిస్తూ 150 మంది విద్యార్థులకు కాస్మోటిక్ నిధులు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, ఫుడ్ ప్రొవియన్స్, లాంటివి ఇవ్వకుండా పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను దుర్వినియోగం చేసిన విషయంలో ఏసీబీ అధికారులు 2016 లో ఆయనపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేశారని తెలిపారు. ఏసీబీ కేసు విచారణలో ఉండగానే పైరవీ చేసి వనపర్తి జిల్లాకు జిల్లా అధికారిగా వచ్చి అవుట్ సోర్సింగ్ కింద వంట మనుషులను, ఇతర విభాగాలకు ఒక్కొక్కరి దగ్గర 50 వేల చొప్పున డబ్బులు తీసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించి తన అవసరాలకు వారిని ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. ఇంట్లో పని చేయడానికి, కారు శుభ్రం చేయడానికి ప్రభుత్వం ఇచ్చే వేతనంతో పనిచేసే వారిని తాను ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరం అన్నారు. సుబ్బారెడ్డి పై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి నరేందర్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారిగా ప్రభుత్వం వాహనాన్ని సమకూర్చితే అట్టి వాహనాన్ని తన సొంత పనులకు వాడుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని కార్యక్రమంలో నాయకులు తయానా ప్రవీణ్ రాజు గణేష్ రాజశేఖర్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### శ్రీధర్ రెడ్డి హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

#### - కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**వనపర్తి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి హత్య కేసు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ నేతృత్వంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ను కలసి విజ్ఞప్తి చేశారు. శ్రీధర్ రెడ్డిని హత్య చేసి నెలలు గడుస్తున్నప్పటికీ నిందితులను నేటికీ గుర్తించకపోవడం పోలీసు శాఖకే మాయని మచ్చ అని అభిప్రాయపడ్డారు. నిందితులను గుర్తించ కపోవడంతో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారని వారికి జరగకుంటే బిఆర్ఎస్ తరపున తామే ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఉద్యమాలు చేస్తామ ని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పిటిసి వెంకట్ రావమ్మ, శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

#### - రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సుల్తానా యాదగిరి





**వలిగొండ,జనవరి 20 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ మలిదశ ఉద్యమ రాష్ట్ర సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వము ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తానా యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రపుల్ రాంరెడ్డి ల ఆధ్వర్యంలో సోమవారం రోజున హైదరాబాదులో బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశార. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు గుర్తింపు కార్డు,250 గజాల ఇంటి స్థలము ఇంటి నిర్మాణాన్ని ప్రభుత్వమే భరించి నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడమర్తి లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి,రంగారెడ్డి రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ కళాకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,యాదగిరి సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు,కోడి సైదులు యాదవ్ నుఅంజలి మంటి మహిళా కమిటీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి, యాదాద్రిభువనగిరి జిల్లామహిళాఅధ్యక్షురాలు,చేర్యాలగాజులయాదగిరితదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ పథకాల ఎంపిక కోసం మండల వ్యాప్తంగా గ్రామసభలు:ఎంపీడీవో డి జితేందర్ రెడ్డి



**వలిగొండ,జనవరి 20 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం రోజు నుండి తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే వివిధ పథ కాల ఎంపిక కొరకు ఈ నెల 21 నుండి 24 వ తేదివరకు రైతు భరోసా, ఇందిర ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు వివిధ పథకాల ఎంపికలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించడం జరుగు తుందని వలిగొండ ఎంపీడీవో డి జితేందర్ రెడ్డి తెలిపారు.21 తారీకు నాడు మంగళవారం రోజున చిత్తాపురం,అక్కంపల్లి, దాసిరెడ్డిగూడెం,దుప్పెల్లి, ఏదు లగూడెం, గోకారం, గొల్లపల్లి, కంచన పెల్లి, నరసయ్య గూడెం, 22వ తారీ కు నాడు బుధవారం రోజున గోపరాజుపల్లి, గుర్నాథ్ పెల్లి కేర్చుపల్లి లోతు కుంట ,ఎం తుర్కపల్లి, మాందాపురం, నాగారం, పులిగిల్ల ,సంగెం టేకుల సోమవారం 23 తారీకు నాడు గురువారం రోజున జంగారెడ్డిపల్లి లింగ రాజుపల్లి మొగిలి పాక నర్సాపురం, నాతాల గూడెం, రెడ్ల రాపాక, సుంకి శాల ,వలిగొండ వరకట్పల్లి వెంకటాపురం 24 తారీఖు నాడు శుక్రవారం జాలు కాలువ, నెమలి కాలువ, పైల్వాన్ పురం ,ప్రొద్దుటూరు వెలువర్తి ,వేములకొండ అరూరు గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ఆయా గ్రామసభలో లబ్ధిదారులు పాల్గొని ఎంపికకు సహకరించాలని ఎంపీడీవో మండల ప్రజలకు తెలిపారు.

# దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యం



**చింతపల్లి,జనవరి 20(ప్రజాక్షేత్రం):**

చింతపల్లిమండల పరిధిలోని మాల్ గోడకొండ్ల,వీటి నగర్ గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధియే తన ప్రధాన లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి సీసీ రోడ్డు %ఉ% బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో అన్ని మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని, అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.అనంతరం మదనపురం గ్రామ పరిధిలోని శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయం నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,పాలక వర్గ చైర్మన్ మరియు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్, %ఎ%రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాజి జడ్పీటీసీలు హరి నాయక్, జంగడి నర్సింహా,మాస మంజుల భాస్కర్,వైస్ ఎంపీపీ యాది గౌడ్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటయ్య,మండల నాయకులు దోతి రెడ్డి,నర్షి రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్,మాజి సర్పంచులు ముచ్చర్ల యాదగిరి,రవీందర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ వెంకట్ నర్సింహా రెడ్డి,ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన సంఘం అధ్యక్షులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మంద జగన్నాథం మన మధ్యన లేకపోవడం ఎంతో బాధాకరం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు,జనవరి 20(ప్రజాక్షేత్రం)**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రపటానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాళులు అర్పించారు.హైదరాబాద్ సాగర్ రింగ్ రోడ్ లోని కేకే గార్డెన్ లో మంద జగన్నాథం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మంద జగన్నాథం గారి తో ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు... 2009 నుండి 2014 వరకు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా పార్లమెంటులో జగన్నాథం గారితో కలిసి ఉద్యమం లో కొట్లాడిన తీరు గొప్పదన్నారు... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల ఆయన కమిట్మెంట్ అసాధారణమైనదని అన్నారు... కుటుంబం ధైర్యం కోల్పోద్దని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు...


## ధర్మవరంలో జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్



**ప్రత్తిపాడు,జనవరి - 20 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ప్రతిపాడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో కాకినాడ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడున్న యువత అసాంఘిక కార్యక్రమాల పట్ల దురాలవాట్లుకు బానిసలు కాకుండా చదువు మరియు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని,ఆటపాటల వల్ల మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం తొ మంచి జీవనశైలి కలిగి ఉంటారని అన్నార. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు,ఎంపీటీసీ 1 జువ్వల బాబులు, ఎంపీటీసీ 3 నానీపల్లి చంటి ,వైస్ సర్పంచ్ బొల్లు చిట్టిబాబు, కోలా తాతబాబు,జువ్వల దొరబాబు, బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


## కైలాస భూమి కొరకు తూర్పు లక్ష్మీపురం గ్రామస్తులు ఎదురుచూపులు



**ఏలేశ్వరం,జనవరి- 20 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా,ఏలేశ్వరం మండలంలోని తూర్పు లక్ష్మీపురం గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో శవ ఖనన కార్యక్రమానికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, తక్షణం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని భారతీయ జనతా పార్టీ మండల రూరల్ అధ్యక్షులు నీలి సురేష్,పూర్వ అధ్యక్షులు కూరాకుల రాజా అన్నారు.సోమవారం వీరి ఆధ్వర్యంలో ఏలేశ్వరం మండల తాసిల్దార్ కు స్మశాన వాటికకు స్థలం కేటాయింపు నిమిత్తం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సురేష్, రాజా మాట్లాడుతూ తూర్పు లక్ష్మీపురం గ్రామంలో సుమారు 50 సంవత్సరాలు నుంచి స్మశానం లేదని అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం కిమ్మూరు గ్రామానికి శవాలను తీసుకువెళ్లి ఖననం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని,కిమ్మూరు గ్రామ ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పతివాడ వెంకటేశ్వరావు,మండల నాయకులు బండారు సూరిబాబు గరికినాగు,కర్రెడ్ల యేసు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాంపల్లి మాజీ జెడ్పీటిసి ఏవీ రెడ్డి



**నాంపల్లి,జనవరి 20(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల పరి ధిలోని మహమ్మదా పురం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఏరెడ్ల వెంకట్ రెడ్డి తండ్రి ,ఏరెడ్ల రామ్ రెడ్డి గారి పార్థివదేహానికి ,నాంపల్లి మండల మాజీ జెడ్పీటిసి ఏవీ రెడ్డి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ నక్క చంద్రశేఖర్, త్రివేణి సంగమం డైరెక్టర్ ఈద శేఖర్, కాంగ్రెస్ నాయకులు గెల్వాల్ రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

- కూటమి ప్రభుత్వానికి దశల వారీగా వినతులు
- అర్హులైన వారికి ఇళ్లస్థలాలు కేటాయించాల్సిందే
- వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం
- జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



**విశాఖ,జనవరి 20(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ ఏ జె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.విశాఖ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపి ఎన్ జి వో హోమ్ లో సోమ వారం వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్లు సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాధ భీమా పథకాన్ని తిరిగి పునరుద్దరించాల ని కూటమి నాయకులకు దశల వారీగా తమ రాష్ట్ర, జాతీయ యూనియన్‌లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ లకు ఆయా అంశాలకు సంబంధించి తాను కూడా వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఎదురు చూస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్ష, కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు, కె.మధన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగన్ మోహన్, కె.శ్రీనివాసరావుతో ఉపాధ్యక్షులు వై. రామకృష్ణ, టి.కృష్ణమూర్తి నాయుడు ఇతర కార్యవర్గ సభ్యులు కె వి శర్మ, రవి శంకర్, చక్రి,, ఎంవీ రాజశేఖర్,బి ఏ నాయుడు,కె. సత్య నారాయణ,బొబ్బర ప్రసాద్, వై..రాజ శేఖర్, శ్రీ లత, కిషోర్, జగన్నాధం,తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ చైర్మన్‌లకి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు




**చౌటుప్పల్,జనవరి 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ చైర్మన్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర మునిసిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కోరారు. సోమవారం మున్సిపల్ చాంబర్స్ కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చైర్మన్ మేయర్ పదవులకు నేరుగా ఎన్నికలు నిర్వహించడం వల్ల మెరుగైన అభివృద్ధిని సమర్ధంగా విధులు నిర్వహంచే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ గాంధీ,స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే సంకల్పంతో 73,74వ రాజ్యాంగ సవరణ చేస్తే దానిక తూట్లు పోడిచే విధంగా గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పురపాలక, పంచాయతీ రాజ్ నూతన చట్టాలను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు.చట్ట సవరణ వల్ల స్థానిక సంస్థలు నిర్వీర్యం అయి పాలకవర్గాలు ఉత్సవ విగ్రహాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల అధికారాలను ప్రభుత్వ అధికారులకు అప్పగించి పాలక వర్గాలపై ఆజాయాయిషి చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు విఫలమై భవిష్యత్లో ద్వీతియ శ్రేణి నాయకత్వం రాకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమల వుతున్నా పురపాలక చట్టాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.తెలంగాణ చరిత్రలో గత ప్రభుత్వ విధానాల వల్ల పురపాలికలు చితికి పోయాయని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత పదకొండు ఎండ్లుగా పేరుకుపోయిన టిడి ఎస్‌ను సుమారు రూ.2700,కోట్ల విడుదల చేసి ప్రజాపాలనకు దిక్సూచిగా నిలిచారని అన్నారు.ఈ నిధుల విడుదల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తు సిఎం కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నిధులను తక్షణం అభివృద్ధికి వెచ్చించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఈ నిధులు రాష్ట్ర ఖజానా ద్వారా కాకుండా మున్సిపల్ సాధరణ నిధుల కింద ఖర్చు చేసే వేసులుబాటు కల్పించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నాంపల్లి ఎమ్మార్వో జి దేవసింగ్

**నాంపల్లి,జనవరి 20(ప్రజాక్షేత్రం):**



ప్రజాక్షేత్రం దినపత్రిక జర్నలిజానికే దిక్సూచి గా నిలుస్తోందని నాంపల్లిఎమ్మార్వో అన్నారు.సోమవారం మండల కార్యాల యం లో ప్రజాక్షేత్రం తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండ ర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై సమగ్ర వార్తలను ఎప్ప టికప్పుడు ప్రచురిస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్న దిన పత్రిక ప్రజాక్షేత్రం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాక్షేత్రం ప్రతి ని ధి దుబ్బ శ్రీకాంత్ నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, దుబ్బ ముత్త య్య,దుబ్బ నరసింహ,నేతల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎలాంటి ఆక్రమాలలో జరగలేదు

**ఆర్మూర్, జనవరి 20(ప్రజాక్షేత్రం):**



అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూ.30 లక్షలు అక్రమాలు జరిగినట్లు కొందరు చేసిన ఆరోపణలు అవాస్తవమని రుజువయ్యాయి.ఆర్మూర్ మండలం అంకాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి అధ్యక్షతన సోమవారం మహాజనసభ జరిగింది. గ్రామానికి చెందిన వినోద్ రెడ్డి అనే వ్యక్తి సొసైటీలో రూ. 30 లక్షల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరాహార దీక్ష చేపట్టారు. దీంతో మహాజన సభ నిర్వహించి గ్రామంలో పాత గోదాంను గతంలోని డిసిఓ సింహాచలం అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి రూ. 30 లక్షలకు విక్రయించినట్లు తెలిపారు. ఈ 30 లక్షలలో 21 లక్షలు మార్క్ ఫెడ్ కు చెల్లించి నట్లు వివరించారు. మిగతా 11 లక్షలు రుణం తీసుకొని సొసైటీ భవనం నిర్మించినందున ఋణం చెల్లించామన్నారు. లక్ష రూపా యలు రెనివేషన్ కు ఉపయోగించినట్లు లెక్కలు చెప్పారు. గ్రామ కార్యదర్శి శ్యామ్ చెప్పిన లెక్కలను మహాజన సభలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రూ. 30 లక్షల లెక్కలు పక్కాగా ఉన్నాయని ఎలాంటి అక్రమాలు జరగలేదని కావాలని కొందరు దురుద్దేశంతో రాజకీయ ఒత్తిడితో ఆరోప ణలు చేశారని గ్రామస్తులు చెప్పారు. అంకాపూర్ గ్రామ ఇమేజ్ ను దెబ్బతీయడానికి వినోద్ రెడ్డిని పావుగా ఉపయోగించుకొని ఆరోపణలు చేశారని చెప్పారు. మానిటరింగ్, క్లస్టర్ అధికారి స్వప్న మాట్లాడుతూ అంకాపూర్ సొసైటీలో అక్ర మాలు జరిగినట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై విచారణ జరప గా పాత గోదాం విక్రయించగా వచ్చిన రూ. 30 లక్షలు మార్క్ ఫేడ్‌కు, భవన నిర్మాణానికి రుణం చెల్లించినట్లు లెక్కలు ఉన్నాయ ని తెలిపారు.ఓచర్లు, రికార్డులు పరిశీలించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి డిసిఒకు నివేదిక అందజేస్తానన్నా రు.కొందరు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని,వాస్తవాలు లేవన్నారు.డిసిఒ అనుమతి తీసుకొని ఓపెన్ టెండర్ నిర్వహించి గోదామును విక్రయించడం జరిగిందని ఎక్కడ అక్రమాలు జరగలేదన్నారు.ఈ మహాజన సమావేశంలో ఆడిటర్ రవీందర్ సింగ్, మాజీ సర్పంచ్లు కిషోర్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ లు గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎంసి గంగారెడ్డి,సొసైటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లెజెండ్ అవార్డుకు ఎంపికైన చక్రపాణి



**ఏలేశ్వరం,జనవరి 20 (ప్రజాక్షేత్రం):**

ఏలేశ్వరం కు చెందిన ప్రముఖ చిత్రకళాకారుడు తూమురౌతు చక్రపాణిని కోనసీమ చిత్రకళా పరిషత్ పోటీల్లో ఆర్ట్ లెజెండ్ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ మేరకు చక్రపాణి అమలాపురంలో జరిగిన 35వ అంతర్జాతీయ కోనసీమ చిత్రకళా పరిషత్ బ్రహ్మోత్సవాల్లో ఈ అవార్డు స్వీకరించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపకుల కొరసాల సీత రామస్వామి మాట్లాడుతు చిత్రకారులను ప్రోత్సహించి ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడమె సంస్థ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ శిల్పి రాజ్ కుమార్ వడియార్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.పణి కుమార్ చిత్రీకరించిన కృష్ణాష్టమి చిత్రమునకు గాను ఆర్ట్ లెజెండ్ అవార్డును వడియార్ చేతుల మీదుగా అందజేశారు చిత్రలేఖనంలో ఫణి కుమార్ కనపరచిన ప్రతిభను ప్రశంసించారు.పణి కుమార్ చిత్రలేఖనంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రపంచ చిత్రకారుడిగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఏలేశ్వరం పట్టణ ప్రజలు పలువురు చక్రపాణినకి అభినందనలు తెలియజేశారు.

## వలిగొండలో నూతన ఏటీఎంను ప్రారంభించిన ఎస్సై యుగంధర్ గౌడ్



**వలిగొండ,జనవరి 20 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన హిటాచి వారి ఏటీఎం సెంటర్ ను స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ సోమవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటీఎం సెంటర్ ను వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమములో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి,ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు భాస్కర్ గౌడ్,కిరణ్,రాజశేఖర్, ఐటి పాముల ప్రభాకర్,పబ్బు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్దరణ

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమ వారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుం టుందని తెలిపింది.

గత రెండేళ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం తో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టువిశ్రాంత న్యాయ మూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

# విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

- 250 గజాల ఇంటిస్థలం ఇవ్వాలి
- త్వరలో విద్యార్థి ఉద్యమకారుల గర్జన సభ
- తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు

**ఉస్మానియా యూనివర్సిటీ జనవరి 20(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల భద్రి ఆధ్వర్యంలో తార్నాకలోని ఉస్మానియా యూనివర్సిటీలో భవిష్యత్ కార్యాచరణ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు విద్యార్థి ఉద్యమకారులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల ఉద్యమం మరువలేని ఘట్టం అని, స్వరాష్ట్రంలో విద్యార్థి ఉద్యమకారులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఉదిమకాలను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. తెలంగాణ ఉద్యమకాలను గుర్తించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, 25 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులుఇవ్వాలని, సబ్సిడీ లోన్లు ఇవ్వాలని సమావేశంలో తీర్మానం చేశారు. అదే విధంగా భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం త్వరలో ఎమ్మెల్యే, ఎంపీ లకు వినతి పత్రాలు అందజేస్తామని, అన్ని యూనివర్సిటీల్లో పర్యటించి, విద్యార్థి ఉద్యమకారుల గర్జన సభను నిర్వహిస్తామని



సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మందాల భాస్కర్, రవీందర్ నాయక్, పంతకాల శ్రీనివాస్, సునీల్ శెట్టి, పుదారి హరీష్ గౌడ్, కృష్ణలత, దర్శన్, గడ్డం శ్రీనివాస్, స్వామి గౌడ్ లావణ్య, పర్శురాజ్, ధనలక్ష్మి, ఎస్ ఎన్ ఆర్, పెంచల సతీష్, పుట్ట రంజిత్, వేదాంత మౌర్య, దర్శనం జానూ, కే రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదు

- 144 వేల కోట్ల ప్యాకేజీ పేరుతో కేంద్రం నయవంచన
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న ఆరోపణ

**విశాఖపట్టణం,ప్రజాక్షేత్రం:**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదని, 11,440 వేల కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించి కేంద్రం ప్రభుత్వ నయ వంచనకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కొన్నారు. విశాఖ ఉక్కుకు సహాయం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రాణం పోస్తోందని అగ్రహారం వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు విలవిల లాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడని కూటమి నేతలు ఇప్పుడు కేంద్రం నుంచి ప్యాకేజీని తామే సాధించామని సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. పెద్ద ప్యాకేజీని అందిస్తున్నట్టు చెబుతున్న కేంద్రం ఈ సొమ్ము వినియోగానికి సవాలక్ష నిబంధనలు పెట్టిందన్నారు. ఈ మేరకు సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరి నిలబడాలంటే ప్యాకేజీలు సరిపోవని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు కేటాయించాలి సొంత బొగ్గు గనులు ఉండాలి రైల్వే వ్యాగిన్స్ కేటాయించాలి. మూసి వేసిన బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలి. సెప్టెంబర్ నుండి బకాయి పడిన ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి. ప్రైవేటు కంపెనీల అప్పులు మాఫీ చేస్తున్నట్లు విశాఖ స్టీల్ అప్పులను మాఫీ చేయాలి. గంగవరం పోర్టులో అదానీ అడ్డంకులు తొలగించాలి. కూటమి ఎంపీల మద్దతుతో ఊపిరి పోసుకున్న మోడీ ప్రభుత్వ ఇకనైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం అపాలని వెంకన్న డిమాండ్ చేసారు,మేక పోతును బలి ఇచ్చే ముందు దాన్ని ముస్తాబు చేసినట్టే అందువల్ల ఇందులో ఒక్క పైసా కూడా ఉద్యోగుల ఈ ప్యాకేజీ సొమ్ము నుంచి జీతాలు చెల్లించడానికి వీలు లేదన్నారు. కేవలం 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ఎ÷–లాంట్ కు 15 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వ దానికి ఎటువంటి షరతులూ విధించ లేదన్నారు. కానీ దానికి పదిహేను రెట్లు విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ పెద్దదని తెలిపారు అంటే 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ వున్న విశాఖ ఉక్కుకు మాత్రం కేవలం 11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తూ సవాలక్ష నిబంధనలు విధించిందని తెలిపారు. పైగా ముడి సరుకులు కొనడానికి కూడా ప్యాకేజీ సొమ్ము వినియోగించరాదని, స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నారు,÷ళింద్రం అందిస్తున్న ఈ ప్యాకేజీ వెనుక వున్న మతలబును మడత పెట్టి కూటమి నాయకులు ప్రజలను నిలువునా ముంచే యడానికి సిద్ధపడు తుందని అన్నారు. కేవలం విశాఖ ఉక్కును కొనుక్కునే ప్రైవేట్ పార్టీ సౌలభ్యం కోసమే కేంద్రం ఈ ప్యాకేజీ ని ప్రకటించిందన్న విషయం తెలుసుకున్న నాడు తెలుగు ప్రజలు గుండెలు బాదు కోవలసి వస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం కేవలం అంకెల గారడీ తప్ప విశాఖ ఉక్కు రివైవల్ కు ఏ మాత్రం ఉపయోగ పడే అవకాశం లేనే లేదన్నారు.గతంలో ఉక్కు మంత్రిత్వ శాఖ ఇచ్చిన రు.500 కోట్లు ఈక్విటీ, ఆర్థిక శాఖ




ఇచ్చిన రు.1,140 కోట్ల రుణాన్ని కలుపుకొని ఇప్పుడు రు.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రక టించిందన్నారు. అంటే ఇప్పుడు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తంలో గతంలో ఇచ్చిన 1640 కోట్లను కలిపేసిందని తెలిపారు అంటే ఇప్పుడు ఇవ్వనున్నది రూ.9800 కోట్లు మాత్రమే. ఇది కూడా ఇప్పటికిప్పుడు కేంద్రం ఇవ్వదన్నారు మార్చి నెలాఖరు లోపల రు.6,800 కోట్లు మాత్రం విడుదల చేస్తారని, ఇందులో సుమారు రు.5 వేల కోట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు గాను చెల్లించడానికే. ఉపయోగించ వలసి ఉంటుందని అన్నారు ఈ విధంగా కేంద్రం ఇప్పుడు,ఇవ్వనున్న రూ.9800 కోట్లలో 2025 డిసెంబరు నాటికి 7,350 కోట్లు రూపాయలు కేవలం బ్యాంకులకే కట్టల్సి ఉంటుందని తెలిపారు. ఇది కాకుండా పాత బాకీల చెల్లింపులు అంటూ రు.1400 కోట్లు టాటా మరో రు.500 కోట్లు వీఆర్ఎస్ కింద చెల్లించి 600 మంది ఉద్యోగుల్ని ఇంటికి –పంపించేయాలని చూస్తుందని తెలిపారు ఈఏడాది చివరకు ఎలాగూ 1200 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు. వారికి రు. 1500 కోట్లు వరకూ చెల్లించాలని అన్నారు. దీంతో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు బైయటకు వెళ్లి పోతారని తెలిపారు. మరో 2000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని ఈ ఏడాది చివరి కల్లా తొలగించాలని పక్రియ వెంటనే ప్రారంభించాలన్న ఆదేశాలు కూడా కేంద్రం ఇచ్చేసిందన్నారు. ఈమేరకు ఇర్చార్జి సీఎండీ సర్సేనా అప్పుడే 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉద్వాసన పలకడానికి కసరత్తు ప్రారంభించేసారని అన్నారు. కేంద్రం ప్రకటించిన 11,440 కోట్ల ప్యాకేజీకి ఇవన్నీ షరతులు అన్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తు పెట్టుకోవాలి. కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్యాకేజీ సూపర్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఇక కేంద్రం ప్రకటించిన రు.11,440 కోట్లలో నాలుగు నెలలగా జీతాలు లేకుండా. అలమటిస్తున్న ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని హుకుం జారీ అయ్యిందన్నారు అంతే కాదు ముడి సరుకులు కొనడానికి (వర్కింగ్ క్యాపిటల్) కూడా ఈ సొమ్మును వినియోగించడానికి వీలు లేదన్నారు. ప్యాకేజీ సొమ్ము మొత్తం స్టబెర్స్ పాత బకాయిలు తీర్చడానికి, బ్యాంకు బకాయలు కట్టడానికి, వీఆర్ఎస్ చెల్లింపులకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిందన్నారు. అయితే మరి వర్కింగ్ కాపిటల్ లేకుండా వచ్చే ఆగష్టు నాటికి విశాఖ ఉక్కు ఎలా నడుస్తాయో కేంద్రంలోని పెద్దలకే తెలియాలి. ముడి సరుకుల కొనుగోలుకు అవసర మయ్యే పర్కింగ్ కాపిటల్కే ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు.కావలసిన స్వంత ఘనుల విషయం ప్రస్తావించ లేదన్నారు ఇక విశాఖ ఉక్కు కోసం వేల ఎకరాల భూముల్ని ఇచ్చిన నిర్వాసితుల గురించి అసలు ప్రస్తావనే లేదన్నారు.

## ఆలూర్‌లో ఘనంగా ఆదివాసిల కులదైవం భీమన్న దేవుని కళ్యాణం



**నిజామాబాద్, జనవరి 20(ప్రజాక్షేత్రం):**

గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న భీమన్న ఉత్సవాలు సోమవారం తో ముగిసింది.ఆలూర్ మండల కేంద్రంలో ఆదివాసి నాయకపోడ్ ఆధ్వర్యంలో భీమన్న ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు.సోమవారం ఉదయం నాలుగు గంటల నుండి భీమన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భీమన్న దేవుని కళ్యాణం జరిపారు. భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడు సభ్యులు పుట్ట కిరణ్,మంతెన ముత్తన్న,ఇంగు రాజు,పుట్ట ఒడ్డన్న,భూమన్న,పవన్,రాజుల సాయిలు, కొందాపురం భూమన్న,ముత్తెన్న,ఇంగు అజయ్, కొందాపురం నవీన్,పుట్ట నడ్పీ మల్లయ్య గ్రామ ప్రజలు,భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని భీమన్న దేవుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## సీటు బెల్టు గురించి అవగాహన కల్పిస్తున్న ఏఎంవిఐ ఎం డి ఫరూక్




**పాల్వంచ,జనవరి 20(ప్రజక్షేత్రం):**

సోమవారం చెక్‌పోస్ట్‌లో రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, డ్రైవర్లకు సీట్ బెల్ట్ గురించి అవగాహన కల్పించారు. డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సలహా ఇచ్చారు. చాలా ప్రమాదాలు సీటు బెల్ట్ ధరించకపోవడం వల్ల ప్రాణాంతకం అవుతున్నా యి.డ్రైవర్ సీటు బెల్ట్ ధరించకపోతే ఎయిర్ బెలూన్ తెరవబడదు. అవగాహన నిమిత్తం వాహనాలపై సీటు బెల్టుల స్టిక్కర్లను అతికించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఎండీ ఫరూక్, కానిస్టేబుల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## సిపిఐ 100 వసంత ఉత్సవాల సంబరాలు ఘనంగా నిర్వహించండి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి



**చేవెళ్ల,జనవరి20, (ప్రజాక్షేత్రం):**

ఈరోజు చేవెళ్లలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ – 2 లో సిపిఐ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశము పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి హాజరై మాట్లాడుతూ...ఈనెల 28వ తేదీన చేవెళ్లలోని కే జి ఆర్ గార్డెన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల నియోజకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని,ఈ మీటింగ్ కు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోణంనేని సాంబశివ రావు హాజరు అవుతున్నారు.కావున పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు,రైతులు,కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క జనరల్ బాడీ మీటింగ్ ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ,పార్టీ సీనియర్ నాయకులు బి సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు పక్కగా అమలు చేస్తున్నాం

- శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్ పల్లి జనవరి 20(ప్రజాక్షేత్రం):**



పట్టణ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు కోసం పక్కాగా ప్రణాళిక ప్రకారం పని చేస్తున్నట్లు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ పథకాల అమలులో భాగంగా నేటి నుండి 23వ తేదీ వరకు మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో సభలను నిర్వహించి సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతి పథకానికి అధికారులను నియమించినట్లు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో సమీక్షలు చేపడుతున్నామని తెలియజేశారు. పారదర్శకంగా పథకాల లబ్ధిదారుల ఎంపిక ఉండేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

**శంకర్ పల్లి జనవరి 20(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య తండ్రి హనుమయ్య వయసు 50 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా కోలుకోలేకపోవడంతో దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని పరిస్థితి పూర్తి వివరాల్లోకి వెళితే కమ్మెట గ్రామానికి చెందినటువంటి గొల్లగూడ యాదయ్య 2023 మార్చ్ 19వ తేదీన హిమాయత్ నగర్ నుండి కమ్మెట కు బైక్ పై వస్తుండగా యాక్సిడెంట్ జరిగింది. యాక్సిడెంట్ జరిగిన వెంటనే స్థానికులు అతడిని హాస్పిటల్ కి తరలించగా కోమాలోకి వెళ్లినట్టు, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్లో బ్రెయిన్ సర్జరీ చేయడం జరిగింది. కుడి చేయి కుడికాలు పక్షవాతానికి గురి కావడం తో తీవ్ర మనోవేదన కు గురయ్యారు. హాస్పిటల్ ఖర్చులకై వైద్యం కొరకు తనకు ఉన్న అరఎరం పొలం పూర్తిగా అమ్మి ట్రీట్మెంట్ తీసుకున్నారు. దాదాపు నాలుగు నెలలపాటు హాస్పిటల్లో గడిపి ఇంటికి చేరుకొని ఫిజియోథెరపీ చేయించుకుంటున్నారు.తాను మాట్లాడలేరు,తన పని తాను చేసుకోలేడు, ఇలా గత రెండు సంవత్సరాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు. కుటుంబం గడవడమే కష్టంగా మారి ఏదైనా పని చేసుకుందామని తన



భార్య అనుకున్న తన భార్య కు నాలుగు ఆపరేషన్స్ కావడం వల్ల తనకు ఆరోగ్యం సహకరించడం లేదు ఒకవైపు భర్త మంచాన పడటం తో కుటుంబ భారం ఇబ్బంది గా మారి తన బిడ్డల చదువు ఆగమై అన్ని తానే చూసుకుంటుంది..ఎలాగైనా దాతలు ఆర్థిక సహాయం చేసి తన భర్త ప్రాణాలు కాపడాలని కోరుతున్నారు.

Account details
A/C no- 141512010001553
IFSC CODE - UBIN0814156
BRANCH- CHEVELLA
BANK NAME - UNION BANK OF INDIA

ఫోన్ నంబర్ ०91 93905 62808

## లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతం చేయండి

**నవాబ్ పేట జనవరి 20(ప్రజాక్షేత్రం):**



నవపేట్ మండల కేంద్రం లో లక్షడప్పుల వేల గొంతుల ప్రచారరథ యాత్రకు స్వాగతం పలకడం జరిగింది. ముఖ్య అతిథులు జాతీయ కళామండలి అధ్యక్షులు అశోక్ మాదిగ కళాబృందం అలాగే వికారాబాద్ జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాదిగ స్వాగతం పలుకుతూ నవాబ్ పేట్ మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు వేయి గొంతులు ప్రదర్శనను భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్ మాదిగ, మండల సీనియర్ నాయకులు చంద్రశేఖర్ మాదిగ, రామచంద్రయ్య మాదిగ, పరమానందం మాదిగ, రత్నం మాదిగ, నరసింహులు మాదిగ, బుచ్చయ్య మాదిగ, జాన్ మాదిగ, చంద్రం మాదిగ, బద్రి మాదిగ, నర్సింలు మాదిగ, చంద్రయ్య మాదిగ, నరసింహులు మాదిగ, చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నవాపేట్ మండలం ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, నవపేట్ మండల అధ్యక్షులు సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.